ప్రజాశక్తి

ఆదివారం 20 అక్టోబర్ 2024 · 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులు భాగ్యలక్ష్మి, రుహల్లా, వెలంపల్లి, విష్ణు, అవినాష్, శ్రీశైలజా, దుర్గ, గౌతం రెడ్డి

గవర్నర్‌ను కలిసి వైసిపి నేతలు

● వరద బాధితులకు సాయం కోసం వినతి

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితులకు కూటమి ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని, తీవ్ర నష్టం వాటిల్లిందని, ఈ నేపథ్యంలో బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్‌కు పలువురు వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు విన్నవించారు. మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, ఎమ్మెల్సీ రుహుల్లా, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, వైసిపి సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జి మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, పిఎసి కమిటీ మెంబెర్ అసిఫ్, వైసీపీ నేత పూనూరు గౌతమ్ రెడ్డి తదితరులు గవర్నరు సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విజయవాడలో వరద బాధితులకు నేటికీ నష్టపరిహారం అందలేదన్నారను. సాయం అందలేదని రోడ్డెక్కిన మహిళల పై లాఠీ ఛార్జి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని దాతల నుంచి రూ..500 కోట్లకుపైగా విరాళాలొచ్చినా బాధితులకు సాయం చేయలేదన్నారు. కనీసంగా వరద వస్తుందని ముందస్తుగా కనీసమైన సమాచారం ఇవ్వలేదన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని, చేతకాని ప్రభుత్వం అని అన్నారు. ప్రజాప్రతినిధులు, (మిగతా 2లో)

జ్యోత్స్న జ్ఞాపకాలు పదిలం

● సంస్మరణ సభలో ప్రముఖులు

ప్రజాశక్తి - మంగళగిరి : తమ ఆత్మీయురాలు గుళ్లపల్లి జ్యోత్స్న జ్ఞాపకాలను పలువురు గుర్తుచేసుకున్నారు. ఆమెతో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ఆమె జ్ఞాపకాలు అందరి హృదయాల్లో పదిలంగా ఉంటాయన్నారు. అమరావతి బాలోత్సవ్ కమిటీ కార్యదర్శి, తరుణీతరంగాలు ప్రధాన కార్యదర్శి, సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) వ్యవస్థాపకురాలు, ప్రముఖ న్యాయవాది, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి గుళ్లపల్లి జ్యోత్స్న సంస్మరణ సభ శనివారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని సికె కన్వెన్షన్లో జరిగింది. ఈ సభలో జ్యోత్స్న ఉద్యమ అనుభవాలను, స్మృతులను ఆమె ఆత్మీయులు అందరితో పంచుకున్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం కోసం తుదివరకూ జ్యోత్స్న కృషి చేశారని కొనియాడారు. మాజీ ఎంఎల్‌ఎ పాటూరు రామయ్య మాట్లాడుతూ మహిళల శ్రేయస్సుకు నిరంతరం పనిచేసిన జ్యోత్స్న మరణం మహిళా ఉద్యమాలకు తీరనిలోటన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ వామపక్ష ఉద్యమానికి చేయూతనిచ్చిన జ్యోత్స్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు (మిగతా 2లో)



సభకు హాజరైన ప్రముఖులు











సభలో మాట్లాడుతున్న థామస్ అబ్రహీం, వడ్డే శోభనాద్రీశ్వరరావు, కె.రామకృష్ణ, కె.ఎస్.లక్ష్మణరావు, దేవినేని ఉమా

గృహ నిర్మాణ లక్ష్యం పూర్తయ్యేనా?

● మూడు నెలలకు 3,783 గృహాలు లక్ష్యం ● వెన్నాడుతున్న ఇసుక సమస్యలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పేద లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు ప్రభుత్వం సాయం ఏ మూలకూ చాలడం లేదు. యూనిట్ సాయాన్ని నూతన ప్రభుత్వం పెంచలేదు. మరోవైపు నిర్మాణ రంగానికి కీలకమైన ఇసుక కొరత వేధిస్తోంది. ఈ పరిస్థితుల్లో తాజాగా ప్రభుత్వం నిర్ణయించిన గృహ నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయడం ఎలా సాధ్యపడుతుందో తెలియక జిల్లా యంత్రాంగం తలలుపట్టుకుంటోంది.

పేద లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి ఒక యూనిట్‌కు ప్రభుత్వం రూ.1.80 లక్షలు సాయం అందిస్తోంది. మూడేళ్ల క్రితం 83,739 మందిని ప్రభుత్వం లబ్ధిదారులుగా గుర్తించింది. మూడేళ్లలో 24 వేల మంది మాత్రమే గృహాలు నిర్మించుకున్నారు. తాజాగా ఈ ఏడాది సెప్టెంబర్ 23 నుంచి డిసెంబర్ 31వ తేదీ నాటికి 100 రోజుల్లో కృష్ణాలో 3,783 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది.

గృహ నిర్మాణంలో సమస్యలు

ప్రభుత్వ సాయం రూ.1.80 లక్షలతో గృహ నిర్మాణాన్ని పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది. 350 చదరపు అడుగుల గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు వ్యయం అవుతోంది. గృహ నిర్మాణానికి సాయాన్ని పెంచాలని లబ్ధిదారులు కోరినా గత వైసిపి ప్రభుత్వం స్పందించలేదు. తాజాగా టిడిపి ప్రభుత్వం గృహ నిర్మాణ సాయాన్ని పెంచలేదు. మరోపక్క 100 రోజుల్లో పూర్తి చేయాల్సిన గృహాలకు సంబంధించి లక్ష్యాన్ని నిర్ణయించింది. అయితే గృహ నిర్మాణంలో కీలకంగా ఉన్న ఇసుక కొరత నిర్మాణదారులను వేధిస్తోంది. టిడిపి ప్రభుత్వం ఇటీవల ఉచిత ఇసుక పాలసీని తీసుకు వచ్చింది. కృష్ణానదికి వరదలు రావడం, యార్డుల్లోనూ ఇసుక లేకపోవడంతో నిర్మాణ అవసరాలకు ఇసుక దొరకడం లేదు. గృహ నిర్మాణాలకు అవసరమైన వారు క్వారీల నుంచి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ఇసుక తోలుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో ఇసుక సమస్య తీవ్రతరమైంది.

కాలనీల్లో మౌలిక వసతుల సమస్య

అర్హులైన లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసింది. దీనికి జిల్లాలో భారీగా భూములు సేకరించింది. 699 లే అవుట్లు ఏర్పాటు చేసింది. కొత్తగా గ్రామాలను నిర్మిస్తున్నామని చెప్పింది. అయితే ఈ లే అవుట్లలో మౌలిక వసతులు సమకూర్చలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 211 లే అవుట్లు పల్లపు ప్రాంతాల్లో ఉన్నాయి. ఇక్కడ ఇళ్లు నిర్మించలేని పరిస్థితి నెలకొంది. మిగిలిన లే అవుట్లలోనూ అంతర్గత రహదారులు, డ్రయినేజీలు ఏర్పాటు చేయలేదు. ఈనేపథ్యంలో కాలనీల్లో మౌలిక వసతుల సమస్య పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంది.

బ్యారేజికి వరద తాకిడి

ఇన్‌ఫ్లో 84,297 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 77,750

ప్రజాశక్తి - విజయవాడ : ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రకాశం బ్యారేజికి వరద నీరు వచ్చి చేరుతోంది. 84,297 క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజికి వస్తుండగా, 77,750 క్యూసెక్కుల నీటిని బ్యారేజికి చెందిన 40 గేట్లను రెండు అడుగులు, మరో 30 గేట్లను అడుగు మేర ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద నీటి మట్టం 12 అడుగులు ఉంది. 4,028 క్యూసెక్కుల నీటిని కెఇ మెయిన్ కెనాల్‌కు, మరో 2,519 క్యూసెక్కుల నీటిని కెడబ్ల్యు మెయిన్ కెనాల్‌కు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు వివరించారు.

కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలను తరలించండి

వియంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి – విజయవాడ : కృష్ణానదికి వరద హెచ్చరికల కారణంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమును 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలిరావాలని పేర్కొన్నారు. ఎటువంటి సాయం కావాలన్నా, ఫిర్యాదులు ఉన్న 8181960909 నంబరుకు వాట్సఅప్ ద్వారా, 0866-2427485, 0866-2424172 నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

నేడు 'వర్తమానంలో లెనిన్ ప్రాధాన్యత'పై సభ

హాజరుకానున్న ప్రబీర్ పుర్కాయస్థ

ప్రజాశక్తి - విజయవాడ : కామ్రేడ్ వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 10 గంటలకు 'వర్తమానంలో లెనిన్ ప్రాధాన్యత' అన్న అంశంపై సభ జరుగుతుంది. విజయవాడ రాఘవయ్యపార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో జరిగే ఈ సభలో ఉపన్యాసకులుగా న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు. ఈసందర్భంగా సీతారాం ఏచూరిపై ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన 'ప్రియతమ నేతకు అక్షర నివాళి' పుస్తకావిష్కరణ జరుగుతుంది.

డ్రోన్ షోకు పకడ్బందీ ఏర్పాట్లు

ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సదస్సు నిర్వహించనుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. నిధి మీనా చెప్పారు. దీనిలో భాగంగా 22వ తేదీ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కష్ణమ్మ ఒడ్డున కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనుందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాల విజయవంతానికి కషిచేయాలన్నారు. డ్రోన్ సదస్సు-భారీ డ్రోన్ షోపై శనివారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, సీపీ ఎస్‌వీ రాజేశేఖరబాబు.. ఉన్నతాధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఈనెల 22, 23న రెండురోజుల పాటు సదస్సు జరుగుతుందన్నారు. అలాగే (మిగతా 2లో)



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ నిధి మీనా, సిపి రాజశేఖరబాబు, వియంసి కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

ఎంఎల్‌సి లక్ష్మణరావుకు వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత ప్రభుత్వ హయంలో విలీనమై తీవ్రంగా నష్టపోయిన తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ శాసనమండలి సభ్యులు కే ఎస్ లక్ష్మణరావుకు శనివారం ఎయిడెడ్ ఉపాధ్యాయులు శనివారం వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలను ఆయనకు వివరించారు. విలీన ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎమ్ వి కష్ణారెడ్డి, అధ్యక్షులు ఎం మోహనవెంకట కష్ణ మాట్లాడుతూ 70 నుండి 100 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు బదిలీ అయిన తమను బదిలీ ప్రక్రియలో దగ్గరి ప్రాంతాలకు మార్చేలే చూడాలని కోరారు. విలీనం వల్ల జీరో సర్వీస్ గుర్తింపు కాకుండా ఎయిడెడ్ కాలం నాటి నుండి కలుపుతూ వంద శాతం సర్వీసు ఇవ్వాలని కోరారు.

హోంగార్డుల కుటుంబాలకు సిపి సాయం

ప్రజాశక్తి-విజయవాడ : మృతిచెందిన హోమ్‌గార్డుల కుటుంబాలకు నగర పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. హోంగార్డ్ (హెచ్.జి.నెం 735) బడుగు నాగరాజు, (హెచ్.జి.నెం 784) మోతుకూరి వీర రాఘవయ్య విజయవాడ నగర హోంగార్డు యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల నగదు చెక్కులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతులమీదుగా నాగరాజు భార్య దుర్గాభవాని, వీర రాఘవయ్య భార్య కొండమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ కె.సుధాకర రెడ్డి పాల్గొన్నారు.



నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : ఆదివారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు గవర్నరుపేట సెక్షన్, గవర్నరుపేట విద్యుత్ ఉపకేంద్రం 11 కేవీ కోకా చలపతిరావు రోడ్డు ఫీడర్, 11 కేవీ దుర్గ అగ్రహారం ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు, మెయింటినెన్స్ నిమిత్తం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు ఎపిసిపిడిసిఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. కోకా చలపతిరావు వీధి, రామస్వామి వీధి, గార్లపాటి వారి వీధి, లిక్కి పుల్లయ్య వీధి, అన్నదాన సమాజం రోడ్డు, నంబూరివారి వీధి, అనపర్తి వారి వీధి, అయ్యం నాయుడు వీధి ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుందన్నారు.

17 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ

మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి న్యాయమూర్తి జరిమానా విధించారు. 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 17 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను శనివారం సంబంధిత కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, 12 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

డ్రోన్ షోకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

22వ తేదీ సాయంత్రం పున్నమిఘాట్-బబ్బూరి గ్రౌండ్స్ వరకు కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమం జరగనుందన్నారు. దేశంలో గతంలో ఎన్నడూలేని విధంగా అయిదువేలకు పైబడి డ్రోన్లతో భారీ డ్రోన్‌షో ఉంటుందని.. సాంస్కతిక కార్యక్రమాలతో పాటు వి-అన్‌బీటబుల్, లేజర్ బీమ్ షో, గ్రాండ్ ఫైర్ వర్క్స్, మ్యూజిక్ బ్యాండ్ తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం సాఫీగా జరగడానికి నియమించిన ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రితో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులుతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, డెలిగేట్స్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి అంశంపైనా ప్రత్యేకంగా దష్టిసారించి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. వీవీఐపీ, వీఐపీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. అతిథులకు సీటింగ్ అరేంజ్‌మెంట్ సరైన విధంగా ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు వసతి తదితరాలపై ప్రత్యేకంగా దష్టిసారించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా బోట్లతో పాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని నిధి మీనా ఆదేశించారు.

పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం: సీపీ రాజశేఖరబాబు

డ్రోన్ సదస్సు-భారీ డ్రోన్‌షో, కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాల విజయవంతానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమాల నిర్వహణకు కషిచేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. ఈసమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సమన్వయ సమావేశం అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర తదితరులు బబ్బూరి గ్రౌండ్స్‌తో పాటు పున్నమిఘాట్ ప్రాంతాలను పరిశీలించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్‌జడ్జి
(జూనియర్ డివిజన్) కోర్టువారు
ఓ.యస్.నెం. 118/2019

బిట్వీన్ :
మహాళి శివశంకర్‌రాజు ....వాది
అండ్
దంతులూరి రవివర్మ వగైరా .... ప్రతివాదులు
టు
డి1 : దంతులూరి రవివర్మ, తండ్రి : విజయవర్మ, డోర్‌నెం. 11/13/19, కందికట్ల వారి వీధి, గునుపూడి, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో సదరు కోర్టువారి నుండి మీకు చాలాసార్లు దావా సమన్లు పంపించినారు. మీరు ఉద్దేశ్య పూర్వకంగా పుచ్చుకొనని యెడల చివరకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని కోర్టువారు మీకు ఆర్డరు వేసియున్నారు. మీ హాజరు నిమిత్తం ది. 21-10-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

మొవ్వ
ది.20-10-2024

సర్వా రామ్మోహన్ ప్రసాద్,
వాది తరఫు న్యాయవాది, మొవ్వ.

మొదటిపేజీ తరువాయి

గవర్నరును కలిసిన వైసిపి నేతలు

టిడిపి నాయకులు డబ్బులు దండుకోవడానికే కానీ బాధితులకు సాయం చేయడానికి చేతులు రావడం లేదన్నారు. మద్యం టెండర్ల ద్వారా, ఇసుక ద్వారా దోచుకోవడానికేనా ప్రభుత్వం ఉందని ప్రశ్నించారు. సాయం అందక నిత్యం కలెక్టరేట్ ముందు వరద బాధితులు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రోట్రోకాల్ ఉన్నప్పటికీ దసరా ఉత్సవాల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మిని ఆహ్వానించలేదని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వరదపై నిర్వహించిన ఎన్యుమరేషన్ అంతా తప్పుల తడకగా తయారయిందన్నారు. సహాయం అందని వారి జాబితాను గవర్నర్‌కు పక్కా ఆధారాలతో సహా ఇచ్చామన్నారు. బాధితులకు న్యాయం జరిగేవరకూ పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

జ్యోత్స్న జ్ఞాపకాలు పదిలం

ఎం.జయకర్, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ ఎస్.సుధాకర్, డాక్టర్ ఖలీల్, న్యాయవాలు రమేష్, పి.శ్రీనివాసరావు, సేఫ్ సభ్యులు జగతి, శేషారత్నం, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది ఎం.సుబ్బారావు, బి.శ్రీనివాసరావు, జి.రామారావు, సిహెచ్.ఆశాలత తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, పి.రామారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కుటుంబ సభ్యులు సుంకర ప్రీతి, సాయి ప్రశాంతి, కోగంటి సత్యం, లంకా శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. స్వరాలయ సేవా సంస్థ తరఫున జోత్స్నపై రాసిన గేయాన్ని ఆమె భర్త సుంకర రాజేంద్రప్రసాద్‌కు రచయిత వడ్లమూడి పద్మ జ్ఞాపికగా జ్యోత్స్న అందజేశారు. ముందుగా జ్యోత్స్న జీవిత చరిత్రపై వీడియో ప్రదర్శించారు.

ఫారమ్ నం. INC 26
(రూల్ 30 కంపెనీల Incorporation రూల్స్, 2014 ప్రకారం)
సంస్థ యొక్క నమోదిత కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రకటన ప్రచురించబడుతుంది
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13లోని సబ్- సెక్షన్ (4) మరియు కంపెనీల రూల్ 30లోని సబ్- రూల్ (6)లోని క్లాజ్-a విషయంలో
కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్టర్న్ రీజియన్, హైదరాబాద్
Incorporation రూల్స్, 2014.

మరియు

HEVINSOFT PRIVATE LIMITED విషయంలో RS నెం: 7, మొదటి అంతస్తు, STPI ఇంక్యుబేషన్ సెంటర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్యాంపస్, స్టెల్లా కళాశాల ఎదురుగా, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం రిజిస్టర్డ్ కార్యాలయం ఉంది. ...పిటిషనర్

కంపెనీ యాక్ట్, 2013లోని సెక్షన్ 13 ప్రకారం, ఎక్స్‌ట్రాలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ ది కంపెనీ యొక్క మార్పును ధృవీకరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రం" కి కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చడానికి వీలుగా 15.10.2024న జరిగిన సాధారణ సాధారణ సమావేశం.

కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఆసక్తిని ప్రభావితం చేసే అవకాశం ఉన్న ఏ వ్యక్తి అయినా MCA-21 పోర్టల్లో www.mca.gov.in పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారమ్‌ను దాఖలు చేయడం ద్వారా లేదా బట్వాడా చేయడానికి లేదా పంపడానికి కారణం కావచ్చు. అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రీజినల్ డైరెక్టర్, ఆగ్నేయ ప్రాంతం, 30 ఫ్లోర్, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం అనే చిరునామాలో అతని/ఆమె ఆసక్తి యొక్క స్వభావం మరియు వ్యతిరేకత యొక్క స్వభావాన్ని తెలిపే అఫిడవిట్ ద్వారా మద్దతు పంపవలెను. గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068, తెలంగాణ ఈ-మెయిల్ ID: rd.ser@mca.gov.in, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 14 పద్నాలుగు) రోజులలోపు కాపీతో దరఖాస్తుదారు సంస్థ దాని రిజిస్టర్డ్ కార్యాలయంలో క్రింద పేర్కొన్న చిరునామాకి పంపవలెను

రిజిష్టర్డ్ ఆఫీస్: RS నెం: 7, మొదటి అంతస్తు, STPI ఇంక్యుబేషన్ సెంటర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్యాంపస్, స్టెల్లా కళాశాల ఎదురుగా, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం, 520008.

దరఖాస్తుదారు హెవిన్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం మరియు తరపున

తేదీ: 15/10/2024
స్థలం: విజయవాడ

For HEVINSOFT PRIVATE LIMITED
RAJEEV KUMAR FRANCIS,
DIRECTOR
DIN: 07680546

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
पटमट शाखा
పటమట శాఖ, పటమట, యమ్.జి. రోడ్, విజయవాడ-520010
ఫోన్-0866-2476442, 9653604241

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ తేలు రాధాకృష్ణ,** అసిస్టెంట్ **మేనేజర్ IFFCO Tokyo** , యమ్.జి. రోడ్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ-520010 **2) శ్రీ తేలు రాధాకృష్ణ,** తండ్రి. రామచంద్రరావు, 46-10-29, చిన్న గాంధీ బొమ్మ వీధి, దానవాయిపేట, రాజమండ్రి-533103, ఆంధ్ర ప్రదేశ్ **3) శ్రీ తేలు లావణ్య,** భర్త.రాధాకృష్ణ, 20-16-52, యస్‌యఫ్3, సాయి రమ్య అపార్ట్‌మెంట్స్, బియమ్‌పియస్ రోడ్డు, ప్రసాదంపాడు గ్రామం, విజయవాడ-520008 **4) శ్రీ తేలు రాధాకృష్ణ,** తండ్రి. రామచంద్రరావు, డోర్ నెం.6-139, ఫాట్ నెం.జియ్-4, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి రమ్య రెసిడెన్సి, బియమ్‌పియస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ **5) శ్రీ తేలు రాధాకృష్ణ,** తండ్రి. రామచంద్రరావు, డోర్ నెం.20-16-52, కరణం వారి వీధి, తుమ్మ లోవ, రాజమండ్రి అర్బన్, ఈస్ట్ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ **6) శ్రీ తేలు లావణ్య,** భర్త.రాధాకృష్ణ, డోర్ నెం.6-139, ఫాట్ నెం.జియ్-4, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి రమ్య రెసిడెన్సి, బియమ్‌పియస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్

స్థిరాస్తి వివరములు: విజయవాడ రూరల్, ప్రసాదంపాడులో శ్రీ తేలు రాధాకృష్ణకు చెందిన శ్రీ సాయి రమ్య రెసిడెన్సీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.జియఫ్-4, డోర్ నెం.6-139, ఆర్.యస్ నెం.74/7 కలిగి మొత్తం 469 చ॥గ॥ల విస్తీర్ణంలో 30 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో కూడిన రెసిడెన్షియల్ ఫ్లాట్, ప్లింత్ ఏరియా 680 చ॥అ॥ల, 100 చ॥అ॥ల బాల్కనీ, 135 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 125 చ॥అ॥ల కారు మరియు టూ వీలర్ పార్కింగ్‌కు కలదు. దీనికి హద్దులలో **స్థలం యొక్క హద్దులు: తూర్పు:** ఉప్పాల లక్ష్మీ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** వల్లంటి సరోజిని, దొడ్డి లోకనాదం గార్ల ఆస్తి, **పశ్చిమం:** 30అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరం:** బండి లక్ష్మీకుమారి గారికి చెందిన ఆస్తి. **ఫ్లాట్ యొక్క హద్దులు: తూర్పు:** లిఫ్ట్ మరియు కామన్ కారిడార్ **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లో కింద శ్రీ తేలు రాధాకృష్ణ బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించనందున తన ఆస్తి అమ్మకమునకు పెట్టియున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పటమట శాఖ, డోర్ నెం.56-11-4, యమ్.జి.రోడ్, పటమట, విజయవాడ-520010, సెక్యూర్డ్ క్రెడిటార్, ఫైనాన్షియల్ అసెట్ సెక్యూటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(2) కింద **11-04-2023** నాటి డిమాండ్ నోటీసు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 అమలు చేయడం జరిగింది. అందులో నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించమని మీకు కోరడం జరిగినది.

ది.03-07-2023 న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని 6/8 నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద మీరు నిర్దేశించిన వ్యవధిలో విక్రయ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధికృత అధికారి సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

సురక్షితమైన ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందుకని, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు, ఇ-వేలం నిర్వహించబడేవి, మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చెల్లించిన ఖర్చులను చెల్లిస్తే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్.13(8)లో మీరు మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.

తేది : 15-10-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



చెక్కు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన పది లక్షల రూపాయల చెక్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆయన నివాసంలో శనివారం బాధితునికి అందజేశారు. మచిలీపట్నం 48 డివిజన్ కు సంబంధించిన పుప్పాల సూరిబాబు గత కొంత కాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడని వైద్యులను సంప్రదించగా సూరిబాబుకు లివర్ మార్పిడి చేయలని సూచించారని అయితే వైద్యానికి అయ్యే ఖర్చును భరించే స్తోమత లేక పోవడంతో మంత్రి కొల్లు రవీంద్ర దష్టికి విషయం తీసుకెళ్లగా ఆయన ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి పది లక్షల రూపాయల మంజూరు చేయించారు. వైద్య ఖర్చుల నిమిత్తం తనకు సహాయం అందించినందుకు మంత్రి కొల్లు రవీంద్ర కు సూరిబాబు కతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో నాణ్యమైన విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని బొడ్డపాడు గ్రామంలో సర్పంచ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకర్ ఆధ్వర్యంలో రైతులకు గ్రామస్తులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేందుకు శనివారం కొత్త ట్రాన్స్ ఫారాలకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ల సహకారంతో రూ. 50లక్షలతో బొడ్డపాడు గ్రామంలో ఉన్న రైతులకు, గ్రామస్తులకు మేలు చేసే విధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యే విధంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, గ్రామంలో ఉన్న ఇంటివిద్యుత్ కనెక్షన్లు వేరు చేస్తూ కొత్త కరెంటు లైన్లు ఏర్పాటు చేశారు.

సిసి రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలోని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. శనివారం పంచాయతీ రాజ్ ఈఈ కే ఐ సుధాకర్ గౌడ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాదును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం ద్వారా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం విస్తత అభివద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్, ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, డిఈఈ పగడాల సురేష్ బాబు ఏఈలు పాల్గొన్నారు.

మాత మరణాలను నివారించండి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో మాత మరణాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్ స్పందన సమావేశ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాత మరణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది జూన్ నుండి సెప్టెంబర్ వరకు జరిగిన మూడు మాత మరణాలు సంభవించడానికి గల వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మాత మరణాలను నివారించడానికి ప్రాథమికంగా గర్భవతుల నమోదు అనేది 12 వారాల లోపునే గహ దర్శనాల ద్వారా క్షేత్రస్థాయి సిబ్బంది అయినా ఏఎన్ఎం నమోదు చేసి వారికి కావలసిన వైద్య పరీక్షలు, రక్తహీనత చికిత్స, ధనుర్వాతం ఇంజక్షన్లు మొదలైన వాటిని సకాలంలో అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్భవతులు కాన్పు అయ్యే వరకు వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా ఎస్కార్టుగా నియమించి సమస్తా గత కాన్పుల కొరకు వారికి ప్రేరణ కల్పించాలన్నారు. హాస్పటల్లో మాత్రమే కాన్పులు అయ్యే విధంగా చూడాలన్నారు. ప్రతి బాలింత ను కనీసం ఆరు సార్లుగహ దర్శనములు చేసి తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణ అందించాలన్నారు. దీనితోపాటు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.గీతా బాయి, వైద్యులు శ్రవణ్ కుమార్ డి సి హెచ్ ఎస్,ఎం. శ్రీనివాస్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ నివేదిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలు



చల్లపల్లి మండలంలో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం, ఉచిత ధ్యాన శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్ కొల్లి రాజేష్ ఆర్థిక వితరణతో గుడివాడ లయన్స్ క్లబ్ నేత్ర వైద్యశాల వారు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాస్టారు, లయన్స్ సభ్యులు వైపిసి ప్రసాద్, మోహనరావు, వై నాగేశ్వరరావు, కె రాధాకష్ణారావు, పి. విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** విజయలక్ష్మి ఆయిల్ కంపెనీ యజమాని దింటకుర్తి రంగనాయకులు ఆర్థిక సహాయంతో లయన్ నర్రా రమాదేవి సాయిబాబు లయన్స్ మల్టీ పర్పస్ సర్వీస్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి విఆర్ కె నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. డాక్టర్ వెంకటరావు యాభై ఐదు మంది కి కంటి పరీక్షలు నిర్వహించి పండ్రెండు మందిని కంటి శుక్లంల ఆపరేషన్ కు ఎంపిక చేసి ఐఒల్ఆపరేషన్ నిమిత్తం గూడూరు నేత్ర వైద్యశాలకు తీసుకెళ్లారు. అధ్యక్షులు ఆర్.రాధా కష్ణ , కార్యదర్శి కె. ప్రసాద్,రెండవ వైస్ ప్రెసిడెంట్, కోశాధికారి రాజకుమార్, యు.సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.వెంకటేశ్వరరావు, వి.మురళీకృష్ణ తగిరిశ సాంబశివరావు లు పర్యవేక్షించారు.

నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యువతకు కావాల్సిన స్కిల్స్ పెంపొందించడంతో పాటు వారికి చక్కటి ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్స్ సెంటర్ పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి)ఎండి అండ్ సీఈవో జి.గణేష్ కుమార్ అన్నారు. ది ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అమరావతి ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని హోటల్ ఫార్ఛ్యూన్ మురళి నందు ‘ స్కిల్ డెవలప్‌మెంట్ ’ హెచ్.ఆర్.కాంక్లేవ్ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గణేష్ కుమార్ మాట్లాడుతూ నేడు ఉద్యోగ అవకాశాలు వివిధ కంపెనీలలో ఉన్నాయని అయితే సరైన స్కిల్స్ లేనికారణంగా యువతను ఎంపిక చేయ లేకపోతున్నామని ఆయా కంపెనీలు చెపుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రత్యేకంగా యువతలో స్కిల్స్, నైపుణ్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా వివిధ సంస్థలు అసోసియేషన్‌లతో భాగస్వామ్యం ద్వారా వివిధ సదస్సులు , సెమినార్లు, వర్క్‌షాపులను నిర్వహించి నైపుణ్యత పెంపొందించేందుకు మార్గాలను తెలియచేస్తున్నామని తెలిపారు. ఐటి అసోసియేషన్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై చక్కటి సదస్సు నిర్వహించారని ఈసందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిపిఐ (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా) విజయవాడ సెంటర్ జాయింట్ డైరెక్టర్ బి.వినయ్‌కుమార్, హెచ్‌సిఎల్ టెక్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్ అధ్యక్షులు దాసరి రామకృష్ణ ఐటిఎఎపి చైర్మన్ ఇంద్రజిత్, అధ్యక్షులు లక్ష్మీ ముక్కవిల్లి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వికలాంగ బాలల పునరావాస కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు : శిరీషా దివ్యాంగ బాలల పునరావాస కేంద్రాన్ని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీహరి శనివారం పరిశీలించారు. పునరావాస కేంద్రంలో బాలలకు అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై నిర్వాహకులను ఆరాతీశారు. వంటగది పరిశీలించి ఆహారం రుచిచూశారు. బాలల ఆరోగ్యం, రక్షణ విషయాలను అడిగి తెలుసుకుని, బాలలతో ముచ్చటించారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపిచంద్, ప్రధాన కార్యదర్శి గుండు శ్రీకష్ణకుమా ర్, సీనియర్ న్యాయవాది జి. లక్ష్మీనారాయణ, కె. గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



శిరీషా రిహేబిలిటేషన్ సెంటర్ను పరిశీలిస్తున్న జడ్జి కె.శ్రీహరి

విద్యుత్ భారాలను విరమించుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యుత్ ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై 2022-2024 సంవత్సరాలకు 20 వేలకోట్ల భారాన్ని ప్రభుత్వం వేయడం వెంటనే విరమించుకోవాలని సిపిఎం మండల బాధ్యులు బి.వి.సినివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని అంగలూరు వెలగచెట్టు సెంటర్,చంద్రాల కమ్యూనిటీ హాల్ సెంటర్ వద్ద సీపీఎం సానుభూతి పరులతో కలిసి ధర్నా శనివారం నిర్వహించారు. సిపిఎం సానుభూతి పరులు చిలుముల కృష్ణ, వేములపల్లి వెంకటేశ్వరరావు, సీహెచ్ శశికుమార్, జి. నాగేంద్ర, ఆర్.జగదీష్, చాట్ల భీమయ్య, కె.చిన్నబ్బాయి పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం వీరవల్లి పరిధిలోని ఎస్ఎన్ పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో సుమారు 50 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి రోడ్డు దాటుతూ ప్రమాదానికి గురై మరణించిన సంఘటన శనివారం జరిగింది. ఏలూరు నుండి విజయవాడ వైపు వస్తున్న కంటైనర్ ఢీ కొనడంతో తీవ్ర గాయాల గురై చనిపోయాడు. మతుడు ఆచూకీ వివరాలు తెలియనందున స్థానిక వీఆర్వో సుధారాణి ఇచ్చిన ఫిర్యాదు పై వీరవల్లి ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. మృతుడు ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని కోరారు.

బావిలో వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గన్నవరం : వీరవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇండియన్ పెట్రోల్ బంకు వెనుకవైపు ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న పాడుబడిన బావిలో 50 సంవత్సరాలు వయసు కలిగిన మగ వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం మృతుడు నల్లగా మాడి పురుగులు పట్టి అతని ఎడమ చేతి పైన జునలే (టుంలే) అని రాసి ఉందన్నారు. మణికట్టు దిగునా బి అనే అక్షరం ఉందన్నారు. మతుడి ఆచూకీ తెలియనందున వీరవల్లి వీఆర్వో పసుపులేటి శేఖర్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ కేసు నమోదు చేశారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు వద్ద కష్ణా నది పాయలో శుక్రవారం గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పమిడిముక్కల సీఐ వై.చిట్టి బాబు, ఎస్సై అర్జున్ రాజు తెలిపారు. శనివారం సీఐ చిట్టిబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రత్యేక బందాలను పిలిపించి బోట్లలో గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గల్లంతైన వ్యక్తి ఉయ్యూరు గ్రామానికి చెందిన జగన్నాథం మూర్తి(39)గా గుర్తించామని తెలిపారు. జగన్నాథం మూర్తి సెప్టిక్ ట్యాంకు డ్రైవర్గా పనిచేస్తున్నాడని, శుక్రవారం మధ్యాహ్నం సెప్టిక్ ట్యాంకు పనులు ముగించుకుని కష్ణా నదిలో స్నానం చేయడానికి దిగి గల్లంతయ్యాడని ఎస్సై అర్జున్ రాజు తెలిపాడు.

సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి : డిఎస్‌పి

ప్రజాశక్తి-అవనిగడ్డ : జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు 30 యాక్ట్ నెల రోజులపాటు అమలులో ఉన్నందున అనుమతి లేకుండా అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్లో సభలు సమావేశాలు నిర్వహించరాదని అవనిగడ్డ డిఎస్‌పి పి మురళీధర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా సభలు సమావేశాలు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్న ముందుగా పోలీసు వారి అనుమతి పొందాలని సూచించారు. దీనిని పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి హెచ్చరించారు.

గ్రావెల్ లారీలను అడ్డుకున్న యువకులు

ప్రజాశక్తి-గన్నవరం : ముస్తాబాద్ రైల్వే కాలనీ కి చెందిన యువకులు గ్రావెల్ లారీలను శనివారం అడ్డుకున్నారు. సుమారు 70 కుటుంబాలు కాలనీలో నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీకి రాకపోకలు కొనసాగించడానికి ఉన్న ఏకైక మార్గం సావర గూడెం వైపు రెండు చెరువుల మధ్యగా ఉన్న రహదారి మాత్రమే. అయితే ఈ మధ్య సంభవించిన బుడమేరు వరద ముంపు కారణంగా ఈ రహదారి షుమారు పది రోజులపాటు పూర్తిగా నీటిలో మునిగి ఉంది. దీంతో ఈ రహదారి మార్గం గుంతలతో పాటు పూర్తిగా ధ్వంసం అవుతుంది. గత వారం రోజులుగా ఈ మార్గము నందు టిప్పర్ లారీలు అధిక లోడుతో రబ్బీసు తోలకం జరుగుతుంది. దీని వలన రోడ్డు పూర్తిగా గోతులు మయమై కాలనీ వాసుల రాకపోకలకుఇబ్బంది కలుగుతోంది. అందువలన ముందుగా రోడ్డుపై గుంతలను పూడ్చిన తరువాతనే ఇటువంటి వాహనాల రాకపోకలు కొనసాగించాలని కోరుతూ కాలనీ వాసులు వాహనాలను నిలుపు చేశారు. లారీ యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో లారీలను వదిలారు.



మాట్లాడుతున్న బాధితులు, నాయకులు సుబ్బయ్య, పద్మ, బాలు

ఉద్యోగాల పేరుతో రూ.1.10 కోట్లకు టోకరా

ప్రజాశకి - భవానీపురం : జిల్లా కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసి 11 మంది నుండి ఒక కోటి పది లక్షల రూపాయలు వసూలు చేసిన ముగ్గురు మోసగాళ్ల నుండి తిరిగి తమ డబ్బులను ఇప్పించాలని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం 40వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పి.వి.చిన్న సుబ్బయ్య కార్యాలయం భవానీపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు జె.విజయ కుమారి, జె.రామలక్ష్మి, ఎల్.నిర్మలాదేవి, జె.వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ తమను ఏ విధంగా ఉద్యోగాల పేరుతో మోసం చేశారో వివరించారు. విజయవాడ విద్యాధరపురంనకు చెందిన న్యాయవాది టి. వెంకటరమణ, అతని సహాయకుడు కిషోర్, వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఓ వైసిపి నాయకుడు షేక్ అహ్మద్ అనే వ్యక్తి కలిసి తమ వద్ద నుంచి ఒక కోటి పది లక్షల రూపాయలను వసూలు చేశారని బాధితులు తెలిపారు. మీకు కోర్టులో సీనియర్ అసిస్టెంట్, క్లర్కు ఉద్యోగాలు వస్తున్నాయని చెబుతూ నకిలీ పత్రాలను, నకిలీ పిడిఎఫ్‌లను చూపించారని వారు వాపోయారు. ఇప్పుడు ప్రభుత్వం మారిపోయిందని తామేమి చేయలేమని చెబుతూ డబ్బులు తిరిగి ఇచ్చేది లేదంటున్నారని వాపోయారు. తమ డబ్బులు విషయమై పలుమార్లు అడిగినా తమను బెదిరిస్తున్నారన్నారు. ఈ విషయమై స్థానిక తెలుగుదేశం నాయకుల సహకారంతో భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఈనెల 18వ తేదీ శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. టిడిపి 40వ డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, 38వ డివిజన్ అధ్యక్షురాలు పితాని పద్మ, టిడిపి నాయకులు సురభి బాలు మాట్లాడుతూ ఈ విషయాన్ని తమ నాయకుల దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. బాధితులు ప్రస్తుతం భవానీపురంలో నివసిస్తున్నందున ఈ విషయాన్ని భవానీపురం పోలీస్ స్టేషన్‌లో తెలిపినట్లు చెప్పారు.

ఆర్థికసాయం

ప్రజాశకి - భవానీపురం : స్థానిక 47వ డివిజన్ పరిధిలోని కెఎల్ రావు నగర్‌లో ఇటీవల గుండెపోటుతో మరణించిన తాడేపల్లి నారాయణ కుటుంబానికి పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయిన తాడేపల్లి నారాయణ వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తూ, చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించాడు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 47వ డివిజన్ జనసేన అధ్యక్షులు వేంపల్లి గౌరీశంకర్ ఎమ్మెల్యే సుజన చౌదరి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని సూచించారు. ఎంఎల్ఎ కార్యాలయ సిబ్బంది శనివారం వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్య దుర్గ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు.

కంచికచర్లలో వర్షం

ప్రజాశక్తి - కంచికచర్ల : అల్పపీడన ద్రోణి ప్రభావంతో శనివారం కంచికచర్లలో భారీ వర్షం కురిసింది. పగటి పూట ఎండ తీవ్రతకు ఉబ్బతీయగా, సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. కొద్దిసేపు కురిసిన భారీ వర్షానికే స్థానిక జుజ్జూరు రోడ్డుపై వరద ప్రవహించింది. రోడ్డుపై రెండడుగుల వరద ప్రవహించటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పదేళ్లుగా రోడ్డు ధ్వంసమై గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారినా పాలకులు పట్టించుకోకపోవటంతో ఏ చిన్నపాటి వర్షం కురిసినా, రోడ్డుపై వరద ప్రవహించటంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. శనివారం కురిసిన భారీ వర్షానికి ఖరీఫ్ సీజన్ సాగుకు పొలాలు శుభ్రం చేయవచ్చని రైతులు అంటున్నారు.



గుళ్లపల్లి జ్యోత్స్న సంస్మరణ సభ దృశ్యాలు



జస్టిస్ టి.రజని



రావి శారద



బి.తులసీదాస్



పి.మధు




తరుణీతరంగాలు ఆధ్వర్యంలో కళా ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు



జి.జితేంద్ర



జి.సురేంద్ర



జ్యోత్స్నపై రాసిన గేయాన్ని ఆమె భర్త సుంకర రాజేంద్రప్రసాద్‌కు జ్ఞాపికగా అందిస్తున్న రచయిత వడ్లమూడి పద్మ



కె.స్వరూపరాణి



డి.రమాదేవి

పాత రాజరాజేశ్వరిపేటలో ఇళ్లు తొలగించొద్దు : సిపిఎం

ప్రజాశకి - భవానీపురం : పాత రాజరాజేశ్వరీపేటలో రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న ఇళ్ళ తొలగింపును ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. పాత రాజరాజేశ్వరీపేటలో ఇళ్ల తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం బృందం శనివారం ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికులను కలిసి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ పాలక కూటమి ప్రభుత్వం ఇళ్ళ రక్షణకు హామీ ఇవ్వాలన్నారు. స్థానిక ఎంఎల్ఎ, ఎంపి కృషి చేయాలని కోరారు. విజయవాడ రైల్వే స్టేషన్ 90 ఏళ్ళు ప్రైవేట్ కంపెనీలకి లీజుకు ఇచ్చిన బిజెపి ప్రభుత్వం పాత రాజరాజేశ్వరిపేట పేదలు ఇళ్లు తొలగించే చర్యలకు పూనుకోవటం బాధాకరమన్నారు. పేదల ఇల్లు పరిరక్షణ పోరాటానికి సిపిఎం అండగా ఉంటుందని అన్నారు. వరద దెబ్బ నుండి ఇంకా తేరుకొని ప్రజలకు ఇళ్ల తొలగింపు డప్పుల మోత బెంబేలెత్తిస్తోందన్నారు. సిపిఎం ప్రతినిధి బృందంలో పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, నగర నాయకులు కె.సూరిబాబు, ఇ.వి.నారాయణ, మల్లేశ్వరరావు, విజయ, శంకర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు డిమాండ్

విద్యుత్ భారాలు మోపితే ఉద్యమమే: సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు పేరుతో రూ.8,114 కోట్ల మేరకు రాష్ట్ర ప్రజలపై తెలుగుదేశం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపేందుకు సిద్ధమైందని, వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో 17వ డివిజన్ రాణిగారితోట సెంటర్లో స్థానిక ప్రజలను కలుపుకొని శనివారం ధర్నా నిర్వహించారు. కాశీనాథ్ మాట్లాడుతూ విద్యుత్ భారాలను ఉపసంహరించుకోకపోతే రాజకీయాలకతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం కరెంటు ఛార్జీల పెరుగుదలకు నిరసనగా ప్రజలు వైసిపిని గద్దె దించి టిడిపి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసేందుకు గత ప్రభుత్వం బాటలోనే ట్రూ అప్ చార్జీలు వసూలు చేసేందుకు సిద్ధమైందన్నారు. ఎప్పుడో 2022 - 23 సంవత్సరంలో వాడుకున్న విద్యుత్ కు ట్రూ అప్ చార్జి పేరుతో ఇప్పుడు రూ. 8114 కోట్ల వసూళ్లు చేసేందుకు పూనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వానికి ప్రజలపై భారాలు వేయకుండా నాణ్యమైన కరెంటు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రైవేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు దోచిపెట్టడానికి ప్రజలపై భారాలు వేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, నగర నాయకులు టి.చంద్రశేఖర్, కోరాడ రమణ, గురుమూర్తి, ఎన్.నాగేశ్వరరావు, వై.కష్ణ, కోటిరెడ్డి, తమ్మిన రమా, ఆదామ్ పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాశీనాథ్; తదితరులు

బస్ సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నుండి విజయ వాడ ఎయిర్ బస్ నూతన సర్వీస్ ను ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీని వాసరావు శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఆయారూట్లలో బస్ సర్వీసులు నడపాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు బస్ ఆక్యుపెన్సీ పెంచడంతోపాటు ఇంధన పొదుపు పాటిస్తూ సంస్థకు లాభాలు వచ్చేలా అంకిత భావంతో పనిచేయాలని, ఆర్టీసీ సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఏ సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ తేజ డి.వి.ఆర్.జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని 'వాక్ ఫర్ ఫ్రీడమ్' ఆరాధ్య ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. మహిళల అక్రమ రవాణా పై విద్యార్థినిలకు సంఘ సభ్యులు అవగాహన కల్పించారు. సహకార భారతి అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆరాధ్య ఉమెన్ సొసైటీ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, సహకార భారతి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.జానకి దేవి, తక్కెళ్ళపాడు గ్రామ మాజీ ఎంపీపీ,డి. రామచంద్ర రావు, స్నేహ క్లబ్ గవర్నర్ కె.కుమార్, ఫోరం ఫర్ ఫ్రీడమ్ ఫైటర్ కె.హనుమంతురావు, కుమారి, తేజ డివిఆర్. కళాశాల ప్రిన్సిపాల్ వలి, కళాశాల యాజమాన్యం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారమివ్వాలి

ప్రజాశకి - భవానీపురం : వాహనం ఢీకొని పారిశుధ్య కార్మికురాలు గురువారం గాయాలపాలై శుక్రవారం మృతిచెందింది. విజయవాడ నగర పాలక సంస్థ 37వ డివిజన్‌లో శానిటరీ కార్మికరాలు రేఖా లక్ష్మి (53) లోబ్రిడ్జిలో విధులు నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు రేఖా లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 37వ డివిజన్‌లో శానిటరీ కార్మికురాలు సంతాప సభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయి సత్యబాబు పాల్గొని నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ వివిధ ప్రాంతాల్లో విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలు నిత్యకత్యం అయ్యాయని, సరైన భద్రత చర్యలు తీసుకోకపోవడం వలన రేఖ లక్ష్మి మరణించిందని తెలిపారు. రేఖా లక్ష్మీ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇల్లు, కార్మిక కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.సాంబులు, ఏడుకొండలు పాల్గొన్నారు.


నగరాల సభ్యులకు సత్కారం

ప్రజాశకి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఇంద్రకీలాద్రిపై ఈనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సేవలందించిన నగరాల సభ్యులను శనివారం సత్కరించారు. దుర్గగుడి ఉత్సవ కమిటీ సభ్యులుగా తమ నగరాల సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు సభ్యులను ప్రభుత్వం నియమించడంతో వారిని సత్కరించినట్లు నగరాలు సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డా. ఎన్.వి.రావు అభినందించారు.

ప్రజల అవసరాలే వారి అడ్డగోలు ఆదాయం. రూ.. వేలల్లో అప్పులిస్తారు... చక్ర, బారు వడ్డీలు వేసి రెట్టింపు వసూళ్లు చేస్తారు. అప్పు చెల్లించకుంటే వేధింపులకు సైతం పాల్పడుతుంటారు. అక్కడితో ఆగకుండా తీసుకున్నదానికి మూడింతలు వేసి కోర్టు నోటీసులు పంపిస్తారు. అడిగేవారే లేకపోవడంతో గన్నవరం డివిజన్లో కాల్మనీ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ వేధింపులు తట్టుకోలేక ఊరు వదిలి వెళ్లిపోయినవారు కొందరైతే... ఆస్తిపాస్తులు అమ్ముకుని కుటుంబ సమేతంగా రోడ్డున పడినవారు మరికొందరు. వీరంతా పేదలు కావడం గమనార్హం.

కాల్‌మనీ దందాలు

- చక్ర, బారువడ్డీలతో రెట్టింపు వసూళ్లు
- బలవుతున్న పేదలు



ప్రజాశక్తి-గన్నవరం : సాధారణంగా నెల వడ్డీకి అప్పు ఇస్తుంటారు. గన్నవరం డివిజన్లో రోజు వడ్డీకి కాల్ మనీ వ్యాపారులు అప్పులు ఇస్తున్నారు. చిరువ్యాపారులను లక్ష్యంగా చేసుకుని ఈ తరహా దందాలకు పాల్పడుతున్నారు. ఓ యువకుడికి అత్యవసరం రావడంతో పట్టణానికి చెందిన ఓ వడ్డీ వ్యాపారి నుంచి రూ.50 వేలను వారం రోజుల్లో ఇస్తానని తీసుకున్నారు. చెప్పిన సమయానికి కాకుండా 20 రోజుల అనంతరం డబ్బులు తీసుకుని వెళ్లారు. తీసుకున్నదానికి రూ.10 వడ్డీ ఇవ్వాలని చెప్పడంతో యువకుడు కంగుతిన్నాడు. గత్యంతరం లేక అడిగినంత చేతిలో పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. గన్నవరం, హనుమాన్ జంక్షన్, అల్లాపురం, దాబాజీగూడెం, వెంకట నరసింహ పురం, ముస్తాబాద్, ప్రసాదంపాడు, రామవరప్పాడు, నిడమానూరు పరిసర ప్రాంతాల్లో కాల్మనీ కేటుగాళ్ల ఆగడాలు శృతిమించిపోతున్నాయనే వాదన ఉంది. కుటుంబ అవసరాలు, విద్య, వైద్యం, వ్యాపారం తదితర అవసరాలకు అప్పులు ఇచ్చి... అడ్డగోలుగా అధిక వడ్డీలు వసూళ్ల చేస్తున్నారు. ఖాళీ ప్రామిసరీ, చెక్కుల మీద అప్పులు తీసుకున్నవారి పరిస్థితి మరింత దయనీంగా మారింది. నిర్ణీత సమయంలో డబ్బులు ఇవ్వకపోతే తీసుకున్న రుణానికి అయిదారు రెట్లు నగదు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. దీంతో ఎవ్వరికి చెప్పాలో తెలియక మానసిక వేదనకు గురవుతున్నావారెందరో ఉన్నారు. గన్నవరానికి చెందిన వ్యాపారి రాము వ్యాపార అవసరాల నిమిత్తం పలువురి వడ్డీ వ్యాపారస్తుల వద్ద రూ.ఒక లక్ష అప్పు తీసుకున్నారు. రెండేళ్లకే అప్పు మొత్తం రూ. 1.50 లక్షలకు చేరుకుంది. అసలు ఇస్తానని చెప్పినా వడ్డీ లేకుండా ఇవ్వడం కుదరదని చెప్పడంతో అయోమయంలో పడిపోయాడు. పెట్టిన వ్యాపారం సాగక మూసేశాడు. అధిక వడ్డీకి చేసిన అప్పులు ఎలా తీర్చాలో మదన పడుతున్నాడు. గన్నవరానికి చెందిన మరో వ్యక్తి అప్పులు తీర్చలేక ఊరు వదిలి వెళ్ళిపోయాడు.

కోట్లు మింగేసి బోర్డు తిప్పేశాడు...

ఇదే సందర్భంలో మధ్యతరగతి, రైతుల నుంచి తక్కువ వడ్డీకి అప్పులు తీసుకుని అవి చెల్లించకుండా బోర్డు తిప్పేసిన వడ్డీ వ్యాపారులు కూడా ఇక్కడ ఉన్నారు. గన్నవరంలో భారీ ఎత్తున వడ్డీ వ్యాపారం నిర్వహించిన ఓ వ్యక్తి రైతుల నుంచి రూ.200 కోట్ల వరకు సేకరించి, చివరకు బోర్డు తిప్పేశాడు. రైతుల నుంచి రూపాయి వడ్డీకి అప్పులు తీసుకుని బయట ఐదు రూపాయలకు వడ్డీ తిప్పేవాడు. అతను తీసుకున్న అప్పులు కోట్లకు చేరిన తర్వాత కుట్రాలోచన చేశాడు. బోర్డు తిప్పేశాడు.

అప్పులు ఇచ్చిన రైతులు డబ్బు అడిగితే మీ చేతనైంది చేసుకోండి, ఎక్కువ మాట్లాడితే మీపై కేసులు పెడతామని బెదిరించే పరిస్థితికి వచ్చాడు ఆ వ్యాపారి. ఈ పరిస్థితుల్లో ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఇచ్చిన సొమ్ము రాక మదనపడుతున్నారు. దీనిపై పోలీస్ స్టేషన్ లోనూ విచారణ జరుగుతోంది.

ఫెన్సింగ్ పోటీలకు 'సెయింట్ జాన్స్' విద్యార్థులు ఎంపిక



ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -14,17 ఫెన్సింగ్ పోటీలకు కృష్ణా జిల్లా, గన్నవరం వియస్. సెయింట్ జాన్స్ మాధ్యమిక పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ సంతోష్ కుమార్ శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో తెలిపారు. విజయవాడ లో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన పదవ తరగతి చదువుతున్న డి. నాగ ప్రియూష,(అండర్ -17) 8వ తరగతి విద్యార్థిని వి. జన్ని ప్రజక్త (అండర్ -14) విభాగంలో అసాధారణ క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో సెలక్షన్ కమిటీ ప్రియూష, జన్ని లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ తెలిపారు. ఈనెల 20 నుండి 22వరకు అండర్ -17, 23 నుండి 25 వరకు అండర్ -14 నంద్యాలలోజరిగే పోటీలకు వారు కష్ణా జిల్లా తరపున ప్రాతినిద్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెవ.బ్రదర్. జిమ్మి కురియోకోస్ , రెవ.బ్రదర్. భల్లా జోసఫ్ , రెవ. బ్రదర్. జయబాలన్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రియూష, జన్ని లను అభినందించారు.



22న గన్నవరంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గన్నవరం సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 22న మంగళవారం గన్నవరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి. నరేష్ కుమార్, గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.పద్మావతి సంయుక్తంగా తెలియజేసారు.ఈ జాబ్ మేళాలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, ఈకామ్ ఎక్స్ప్రెస్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 40 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12,వేల నుండి రూ.30,వేల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన అలవెన్స్ ఉన్నాయన్నారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://tinyurl. com/jobmela-gvm లింక్‌లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, రెజ్యూమ్, ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలన్నారు. మరిన్ని వివరాలకు 7981368429 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

నివాసాల మధ్య మద్యం దుకాణాలు తొలగించాలని నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి : నివాసాల మధ్య మద్యం దుకాణాలను తొలగించాలని వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ డి వనజాక్షి కి వినతి పత్రం అందించారు. బైపాస్ రోడ్ లోని సాగర్ థియేటర్ సమీపంలో నివాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ఎస్సీ బాలికల వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాల వెళ్లే బాల బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటారని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ టి కాలనీ, రాధానగర్, సొంత బజార్, రైతు బజార్ కు వెళ్లడానికి ఇదే ప్రధాని రహదారి అని, నిత్యం కత్తిగా ఉండే ఈ రహదారిలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. అనంతరం చల్లపల్లి సిఐ కె ఈశ్వర రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, క్యాలెండర్, బళ్లా వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు వెనిగళ్ళ వసంతరావు, పరుచూరి జనార్ధన్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఈనెల 18 వ తేదీన గుడివాడ ఏజేకే మున్సిపల్ హైస్కూల్లో జరిగిన పోటీల్లో గుడ్లవల్లేరు మండలం అంగులూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ 1 జి జగన్మోహనరావు శనివారం తెలిపారు. ఖో ఖో లో పోటీలలో పి గాయత్రి, టి కీర్తిహాసిని గెలుపొందగా, బ్యాడ్మింటన్ లో ఎం. కవిత, బి అశ్విత, యోగాలో బి దుర్గా భవాని, పి లిఖిత, కబడ్డీలో టి కీర్తి,హాసిని పి గాయత్రి జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారన్నారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జగన్‌మోహన్‌రావు, పాఠశాల వ్యాయామోపాధ్యాయురాలు జి మెర్సీ రోజీన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు అభినందించారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : కంటి సమస్యలు ఉన్నవారు ఈనెల 21వ తేదీన నిర్వహించే ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని పమిడిముక్కల మండల విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు బంద్రపల్లి యోబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని సంతాన సాయిబాబా మందిరం ఆవరణలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పమిడిముక్కల సంఘం విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగ సంఘాలు సంయుక్తంగా విజయవాడ మాక్స్ విజన్ వారిచే వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు మందులు పంపిణీ చేస్తామన్నారు. దీనిని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరు చంద్రపాల్ బొల్లా వెంకటేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో, కబడ్డీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి అండర్- 14, అండర్- 17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, యోగసనాల క్రీడా జట్ల ఎంపిక స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు మండలా ల నుంచి 260మంది బాలబాలికలు ఈపోటీలలో పాల్గొనగా ఎంపికైనవారు ఈనెలలో జరిగే జిల్లాస్థాయి ఎస్ఎఫ్ పోటీల్లో నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నటు నియోజకవర్గ స్పోర్ట్స్ ఇన్చార్జ జీవీ రమణ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యా యిని జ్యోత్స్నదేవి, కంకిపాడు, పెనమలూరు మండల స్పోర్ట్స్ ఇన్చార్జు హరిగోపాల్, సురేశ్ కుమార్, పీడీలు జీఆర్ఎం లాల్, మురళి విద్యార్థులను అభినందించారు.

సబ్సిడీపై వెయ్యి టన్నుల టమాటా

- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం విజయసునీత



రైతుబజారులో టమాటా స్టాల్ ను పరిశీలిస్తున్న విజయసునీత

ప్రజాశక్తి- ఉయ్యూరు : రాష్ట్రంలో వెయ్యి టన్నుల టమాట సబ్సిడీపై రైతుబజార్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందజేసిందని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం విజయసునీత అన్నారు. ఉయ్యూరు రైతుబజార్లో సబ్సిడీ టమాట స్టాల్ను శనివారం కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల టమా ట, ఉల్లిపాయలు దిగుబడి గణనీయంగా తగ్గిపోగా ఉద్యాన పంటల దిగుబడి కూడా తగ్గి వీటి ధరలు పెరి గాయన్నారు. వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. టమాట అత్యధికంగా పండించే మదనపల్లి, పలమనేరు లాంటి ప్రాంతాల నుంచి రాష్ట్రంలో అన్ని రైతుబజార్లకు సరఫరా చేసి తక్కువధరకు అందించామన్నారు. గతంలో కిలో రూ.75 పలికిన టమాటా ధర ప్రస్తుతం రూ.40కు తీసుకు వచ్చామన్నారు. దీంతో ధరల స్థిరికరణ జరిగి బహిరంగ మార్కెట్లో కూడా ధరలు అదుపులోకి వచ్చాయని పేర్కొన్నారు. రానున్న కార్తీకమాసంలో కూడా ధరలు పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకు న్నామన్నారు. ఉయ్యూరు రైతుబజార్ పల్లంగా ఉన్న నేపథ్యంలో వర్షం కురిసినప్పుడు నీరు పోయే మార్గంలేక నిలిచి బురదకయ్యగా తయారవడంతో వినియోగదారులు, రైతులు అసౌకర్యానికి గురవుతున్నారని విలేకరులు ఆమె దష్టికి తీసుకురాగా చుట్టూ ప్రహరీ ఏర్పాటు, మెరక పనులు చేసి నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య, జిల్లా అగ్రిట్రేడ్, మార్కెటింగ్ అధికారి ఎల్. నిత్యానందం, రైతుబజార్ అధికారి బి. శ్రీ నివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేసిన ఎంఎల్ఎ సౌమ్య

గ్రామాల్లో 'పల్లెపండుగ'

ప్రజాశక్తి - వీరులపాడు : పంచాయతీలో ప్రతి గ్రామం అభివృద్ధి చెంది, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగై, ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం పెద్దాపురం, జయంతి, చౌటపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. పెద్దాపురంలో 30 లక్షలు జయంతిలో 50 లక్షలు చౌటపల్లిలో 20 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి బాధ్యతలు వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెలలో మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామపంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అరుంధతి దేవి మండల పంచాయతీరాజ్ ఇంజనీరు రవికుమార్ దాములూరు మధుసూదన్ రావు పసుపులేటి పుల్లారావు భారత రెడ్డి గువ్వల సత్యనారాయణ తిరుమల శెట్టి సాంబశివరావు గురుజాల అజయ్ కుమార్ గ్రామ సర్పంచి పుల్లయ్యపాల్గొన్నారు.

మంగొల్లులో

ప్రజాశక్తి - వత్సవాయి : పల్లెలే పట్టుకొమ్మలు అనే లక్ష్యంతో ముందుకెళ్తుతున్నట్టు ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండలంలోని మంగొల్లు, సింగవరం, కన్నివేడు తదితర గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ నిధుల నుండి రూ.20 లక్షలు, మంగొల్లు రూ.40 లక్షలు, సింగవరంలో రూ.30 లక్షలు సిసి రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, వడ్లమూడి రాంబాబు,బొల్ల వెంకటేశ్వరరావు, బొల్ల తులశమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సుస్థిర ప్రణాళికలు రూపొందించినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలులో పల్లెపండుగ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామంలో 320 మీటర్ల పొడవునా 2 రహదారులకు నిర్మాణానికి రూ.30 లక్షల అంచనా వ్యయంతో శాసనసభ్యులు కృష్ణప్రసాదు శంకుస్థాపన చేశారు. కేతనకొండలో సిసి రోడ్ల నిర్మాణాలకు ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల నుంచి కేతన కొండలో 429 మీటర్ల పొడవునా 7 రహదారుల నిర్మాణానికి రూ.45.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కేతనకొండలో కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఇంజనీర్ మహమ్మద్ ఖాలీలుర్ రహమన్ సౌజన్యంతో విద్యార్థులకు స్నాక్స్ బ్యాగులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పంపిణీ చేశారు. చిలుకూరులో రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. చిలు కూరులో 290 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు ఎన్‌ఆర్ఇజిఎస్ నుంచి మంజూరయినట్లు తెలిపారు.

తిరువూరు : పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు శనివారం సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. వావిలాల, పెద్దవరం, ఎర్రమాడు, రాజుగూడెం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు వెదురు వెంకట నర్సిరెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అందని నష్టపరిహారం



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గత నెల అకాల వర్షాల కారణంగా వరద ముంపునకు గురై సర్వం కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అంచనా వేయడంలో రెవెన్యూ, సచివాలయం అధికారుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తూ ఆఫీసు చుట్టూ తిరుగుతున్న వరద బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం రెవెన్యూ కార్యాలయం ఎదుట బాధితులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వరద వల్ల నష్టపోయిన ఏ ఒక్క బాధితుడికీ నష్టం వాటిల్లకుండా నష్టపరిహారం అందించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే కొంత మంది అధికారుల వల్ల నిజమైన లబ్దిదారులకు నేటికీ కూడా నష్టపరిహారం రాకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగున్నారన్నారు. మండల పరిధి సుమారుగా రెండు వేలు మందికి పైగా వరద నష్టపరిహారం రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వరద బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమకు నష్టపరిహారం రాలేదని బాధితులు వాపోతున్నారు.

దళితుల పెన్షన్లు తొలగింపుపై నిరసన



వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల పరిధిలో పలు గ్రామాల్లో ఉన్న దళితుల కులవృత్తులైన చెప్పులు కార్మికులు ,డప్పు కళాకారుల పెన్షన్లు తొలగించినందుకు నిరసనగా బాధితులు శనివారం కంచికచర్లలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు జడ్పీటీసీ వేలపల ప్రశాంతి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సామాజిక సాధికారత సర్వే పేరుతో మండల పరిధిలో పలు గ్రామాల్లో ఉండే చర్మ కార్మికులు డప్పు కళాకారులకు చెందిన 692 పెన్షన్లను తొలగింపునకు లబ్ధిదారులకు మండల పరిషత్ అధికారి వద్దనుండి నోటీసులు జారీ అయ్యాయి. ఆ నోటీసులలో మూడు రోజుల్లో తమ ఆధారాలను సమర్పించాలని పేర్కొన్నారు. దీంతో శనివారం పెన్షన్‌దారులు డప్పులు కొట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి మాట్లాడుతూ గతంలో పెన్షన్ మంజూరు చేసే సమయంలో అప్పటి అధికారులు అర్హతలను పరిశీలించి అర్హుడైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేశారు.. యథావిధిగా పెన్షన్‌దారులకు పెన్షన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ పి.జాహ్నవి, మండల పరిషత్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం భారీ ప్రదర్శనగా డప్పులతో నినాదాలు చేసుకుంటూ చెవిటికల్లు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేల్పుల రమేష్, ముప్పాళ్ళ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో వ్యవసాయ రంగ సమస్యలపై సదస్సు



కరపత్రాలు చూపుతున్న నాయకులు, రైతులు

ప్రజాశక్తి - వీరులపాడు : ఈ నెల 21, 22 తేదీల్లో వ్యవసాయ రంగ సమస్యలపై విజయవాడలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోల సైదులు కోరారు. శనివారం ఈర్లపాడులో ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21, 22 తేదీలలో వ్యవసాయ రంగ సమస్యలపై విజయవాడలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. సైదులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుందని అన్నారు. ప్రధానంగా దేశవ్యాప్తంగా కనీస మద్దతు ధరల చట్టం అమలు, పరచాలని కేరళ తరహాలో రుణ విభజన చట్టం అమలు చేయాలని ,విద్యుత్ రంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెస్తున్న సంస్కరణలు, వ్యవసాయ రంగం ప్రజలపై వాటి ప్రభావం, సాగునీటి రంగంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల నిర్మాణం, వరదల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు, సమగ్ర పంటల భీమా ఆవశ్యకత, ఐక్య ఉద్యమాల ప్రాధాన్యత వంటి అంశాలపై సదస్సు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి ,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోడూరు పిచ్చేశ్వరరావు, వట్టి కొండ పార్థసారథి, సత్యం, భగీరథ తదితరులు పాల్గొన్నారు

పరిటాలలో కాలుష్యంపై ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న బాలకృష్ణ, శ్రీనివాస్, హాజరైన ప్రజలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో కొనసాగుతున్న బి.త్రివిక్రమ్ క్వారీ 2.361 హెక్టార్ల విస్తీర్ణంలో రోడ్డు మెటల్, బండ రాళ్లు, మైనింగ్ కోసం కాలుష్య కాలుష్య నియంత్రణ మండలికి దరఖాస్తు చేసుకున్నారు. దీనితోపాటు ఆజాద్ క్వారీ కూడా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంది. దీనిపై కంచికచర్ల మండలం పరిటాల పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఆర్ డిఒకె బాలకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ పాల్గొని ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా పరిటాల గ్రామానికి చెందిన మాగంటి అబ్బాయి మాట్లాడుతూ క్వారీ యజ మానులు సరైన విధి విధానాలు పాటించకపోవడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామానికి సమీపంలో క్వారీలు ఉండటం వల్ల భారీ ఎత్తున జరిగే బ్లాస్టిం గ్‌ల వల్ల వచ్చే పెద్ద పెద్ద ప్రకంపనలకు తమ ఇళ్ళు బీటలు వారుతున్నాయన్నారు. సమీప పరిటాల గ్రామానికి సైతం ఎటువంటి సహాయ సహకారాలు అందటం లేదని, రోడ్లు సైతం బాగా దెబ్బతింటున్నాయన్నారు. విపరీతమైన కాలు ష్యం పేరుకుపోవడంతో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురవు తున్నాయని అన్నారు. అనుమతులు మంజూరు చేసే సమ యంలో వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి గ్రామంలో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యక్రమం ఏర్పాటు చేయ టంపై పలువురు బాహాటంగా విమర్శించారు. ఆర్‌డిఒ కె.బాలకృష్ణ మాట్లాడుతూ ఈ సమావేశం కేవలం ప్రజా భిప్రాయం కోసం మాత్రమేనని, తమ దృష్టికి వచ్చిన విష యాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

వరద నష్ట పరిహారమివ్వాలని ధర్నా

ప్రజాశక్తి - కంచికచర్ల : గత నెలలో కృష్ణానదికి వచ్చిన వరదలకు ముంపుకు గురైన బాధితులకు నష్ట పరిహారం అందించాలని బాధితులు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కృష్ణానది వరదకు మండల పరిధిలోని చెవిటికల్లు, కొత్తపేట, గని ఆత్కూరు, మున్నలూరు, కునికినపాడు, వేములపల్లి, ఎస్.అమరవరం, తదితర గ్రామాల్లో 8713 ఇళ్లు నీట ముని గాయని బాధితులు వాపోయారు. వేలాది మంది నిరాశ్రయులై 3 రోజులపాటు పునరావాస కేంద్రంలో ఉన్నారని, ప్రభుత్వ అధికారులు వరద బాధితులను గుర్తిం చటంలో ఉదాశీనంగా వ్యవహరిం చటంతో బాధితులకు పరిహారం అందలేద న్నారు. అనంతరం తహశీల్దార్ జాహ్నవికి వినతిపత్రం అంద జేశారు. జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, వైసిపి నాయకులు వేల్పుల రమేష్, ముప్పాల్ల శివాజి, పత్తిపిటి కృష్ణమూర్తి, విశ్రాంతమ్మ మాడుగుల మధు పాల్గొన్నారు.

పరామర్శ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం, కొత్త రెడ్డిగూడెం, రెడ్డిగూడెం గ్రామాల్లో టిడిపి నాయకుల కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పరామర్శించారు. తొలుత ఉయ్యూరు బోసి రెడ్డి కుమారుడు అంజిరెడ్డి కుటుంబాన్ని, మరీదు రోశయ్య కుటుంబాన్ని వారి వారి స్వగృహాల్లో కలిసి పరామర్శించారు. అనంతరం కాలు సర్జరీ చేయించుకుని విశ్రాంతి పొందుతున్న ఉయ్యూరు రత్తాని పరామర్శిం చారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బోయినపల్లి సాంబయ్య ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయిం చుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్నారు. ఆయనను ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పరామర్శించారు.

దేవాలయ పరిధిలోని మద్యం షాపును తొలగించాలి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో పాత బస్టాండ్ లో నూతనంగా మద్యం షాపును శుక్రవారం ప్రారంభించడంతో అడ్డుకున్న దేవాదాయ శాఖ అధికారులు రాత్రి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాపును మూయించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే దేవాదాయ శాఖ నిబంధనలను విరుద్ధంగా వారి ఆదేశాలను భేఖాతర్ చేస్తూ హెచ్చరిక బోర్డును తొలగించి శనివారం నుండి మద్యం దుకాణాన్ని ప్రారంభించారు. ఈ విషయమై ఆర్డిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి తొర్లికొండ సీతారామయ్య, కేదారేనాథ్ శర్మ, సాంబశివరావు, మునగంటి కామేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

స్వర్గపురికి విరాళం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం(తోసా) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మునకుళ్ల రోడ్డులోని స్వర్గపురికి పార్థివ దేహాల తరలింపుకు అవసరమై వాహనం కొనుగోలుకు దాతలు ముందుకొస్తున్నారు. ఆకుల లలి తాంబ జ్ఞాపకార్థం కుమారుడు ఆకుల వెంక ట సురేష్ బాబు రూ.లక్ష రూపాయలు విరాళాన్ని తండ్రి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శనివారం తోసా సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోసా సభ్యులు ఎన్.కాశీ, కె.రవి, ఆర్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పాగోలు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం రహదారి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కనకపర్తి శ్రీనివాసరావు భూమి పూజ అనంతరం మాట్లాడారు. సర్పంచ్ తోట శ్రీనివాసరావు, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఎంపీటీసీ మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), టీడీపీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మేకా వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే గుడివాడ నియోజకవర్గంలో 23 కోట్లతో రోడ్ల అభివద్ధి చేపట్టామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పోలిమెట్ల, శేరి కల్వపూడి, అంగలూరు, చంద్రాల, విన్నకోట గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పాల్గొని రూ 1.21 కోట్లతో కుచ్చికాయల పూడి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణాన్ని శంకుస్థాపన చేశారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరి జగన్మోహన్ రావు, పొట్లూరి రవి, తాతారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెడన :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సిసి రోడ్లు నిర్మించేందుకు శనివారం శంకుస్థాపన చేశారు. ఎస్వి పల్లిలో రూ.15 లక్షలు, పుల్లపాడు రూ.21 లక్షలు, చోడవరం రూ.5 లక్షలతో ఆరు సిమెంట్ రోడ్లను నిర్మించేందుకు ఆయన భూమి పూజ చేశారు. ఎస్వి పల్లి మాజీ సర్పంచ్ కాగిత నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదముత్తేవి గ్రామంలో సిసి రోడ్లకు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగ లక్ష్మిప్రసన్న, పంచాయతీ కార్యదర్శి, ఆర్ అండ్ బి ఏఈ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రజలకు మంచి చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రూ.1.23కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణ పనులకు శనివారం శంఖుస్థాపన చేశారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్ మోహన్ రావు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రుద్రపాక గ్రామ సర్పంచ్ జంగం రాజు, మండల టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు ద్వారా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని గురజాడ, కపిలేశ్వరపురం, తాడంకి గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, నాగన్న, సుబ్రహ్మణ్యం, తోలేటి ముత్తయ్య, శ్రీనివాసరావు, ఎలమంచిలి శ్రీధర్ పాల్గొన్నారు.

25లోగా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ఉర్దూ భాష అభివద్ధి, సాహిత్యంతో పాటు వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారికి ప్రదానం చేసే పురస్కారాలకు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి కృష్ణాజిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి అబ్దుల్ రబ్బానీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ స్థాయి పురస్కారం, డాక్టర్ అబ్దుల్ హఖ్ ప్రాంతీయ స్థాయి పురస్కారంతో పాటు ఉర్దూ సాహితీవేత్తలు, స్కాలర్లు, కవులు, పాత్రికేయులు, విమర్శ, పరిశోధన, గద్య బోధన తదితరాల్లో సేవలందించిన ఆరుగురికి జీవితకాల సాఫల్య పురస్కారాలు అందిస్తామన్నారు. ఉర్దూ భాషాభివద్ధికి కషిచేసిన వారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఉర్దూతో అత్యున్నత శ్రేణిలో రాణించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారాలను కూడా అందిస్తామన్నారు. స్వతంత్ర భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నవంబర్ 11న (మైనారిటీల సంక్షేమ దినోత్సవం) అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయస్థాయి పురస్కారం కింద రూ. 1,25,000తో పాటు సర్టిఫికెట్, మెమెంటోను డా. అబ్దుల్ హఖ్ ప్రాంతీయ పురస్కారం కింద రూ. లక్ష, సర్టిఫికెట్, మెమెంటోను ప్రదానం చేస్తారని తెలిపారు. ఉర్దూ అకాడమీ జారీచేసిన దరఖాస్తు ఫారం పూరించి ఉపాధ్యాయులు, డీఈవో/డిప్యూటీ డీఈవో ద్వారా, ఇంటర్, డిగ్రీ కళాశాలల ఉపాధ్యాయులు ప్రిన్సిపల్, డీఈవీవో/ఆర్ఐవో ద్వారా, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు ప్రిన్సిపల్/రిజిస్ట్రార్ ద్వారా ప్రమాణ ప్రతులను జతచేసి పంపాలని వివరించారు. దరఖాస్తులను డా. మొహమ్మద్ మస్తాన్, డైరెక్టర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ, డోర్ నెం. 76-1-6ఏ/ 1,2, మాలవిక విల్లా, హెచ్‌బీ కాలనీ, భవానీపురం, విజయవాడ, 520012 చిరునామాకు స్వయంగా లేదా పోస్ట్/కొరియర్ ద్వారా పంపించాలని సూచించారు.

రాష్ట్ర వ్యవసాయ సదస్సును జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 21,22 తేదీల్లో విజయవాడలోని ఎంబీవీకే భవన్‌లో జరిగే రాష్ట్ర వ్యవసాయ సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి కేరళ రాష్ట్ర మంత్రి ఎంబి రాజేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏఐకెఎస్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విజూ కృష్ణన్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని రైతులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీ కష్ణా రెడ్డి, గుడివాడ మండల రూరల్ రైతు సంఘం కార్యదర్శి శొంఠి ఉమామహేశ్వరరావు, రజని, కొండ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.ఈ.ఓ.1 జి. జగన్ మోహన్ రావు, ఎమ్.ఈ ఓ-2 జి. గోపాల్ రావు పాఠశా లలో అమలు అవుతున్న పథకాలు, కచ్చితంగా అమలు పరచవలసిన కొన్ని ముఖ్య కార్యక్ర మాలపై ప్రధానో పాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయుల హాజరు ఉదయం 9 గంటల లోపు, విద్యార్థుల హాజరు గంటల 9:30 నిమిషాలలోపు అటెండెన్స్ కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని, టీ.ఎం.ఎఫ్ పోటోల కాప్చర్ ను ప్రధానోపా ధ్యాయులు, సచివాల సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు కచ్చితంగా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్ర్యమంలో కవుతరం హై స్కూల్ హెచ్. యం బివిఎన్ఎల్.పద్మావతి ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఐఇఆర్పి లు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : మానిసక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారికి తగిన విధంగా సహకారం అందించేందుకు ఫీల్ గుడ్ సంస్థ ప్రత్యేక సర్వేను నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధి కె.కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సర్వే గురించిన వివరాలను తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సంబాషణలకు స ంబంధించిన చర్చలను తెలియచేసేం దుకుగాను 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్ బీయింగ్ - 2024'తో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మానసిక సమస్యల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇందులో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు. ముఖ్యంగా నిరంతరం పలు సమస్యలతో ఉన్న వారికి వారి అడ్డంకులను ఎదుర్కోనేందుకు మానసిక క్షేమం గురించి తెలియచేసే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

మున్సిపల్ టీచర్ల సమస్యలపై యుటిఎఫ్ ధర్నా



మాట్లాడుతున్న ఎస్పీ మనోహర్ కుమార్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : మున్సిపల్ టీచర్ల సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో గల యస్.జి.టి పోస్టుల అప్గ్రడేషన్ ,ప్రమోషన్స్ , బదిలీలు , పి.ఎఫ్ అకౌంట్లు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల కు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని జి . ఓ లు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన సమస్యలైన హైస్కూల్లో ఉన్న ఎస్జీటీ పోస్టుల అప్‌గ్రేడేషన్, మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, 19 సంవత్సరాలు నుండి జరగని బదిలీలు వంటి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్స్ సమస్యల గురించి గతం లో అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చామనీ గాని ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 24 న సియస్సి కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని ఎన్టీఆర్ జిల్లా డీఈఓ యు వి. సుబ్బా రావుకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు, ఏ సుందరయ్య, జిల్లా సహధ్యక్షులు ఎం .కష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఏ.అనంత్ కుమార్, కె.గంగ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.లింగారెడ్డి, ఆడిట్ కమిటి కన్వీనర్ శ్రీ ఏ.గోపాల కష్ణ, సిటీ సీనియర్ నాయకులు కే.మల్లికార్జున్ రెడ్డి, , సిటీ నాయకులు ఎం . శ్రీనివాస్ రావు, జే.రామకష్ణ, బి.సుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నోటికి నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

నోటికి నల్ల రిబ్బన్లతో వ్యాన్ డ్రైవర్లు నిరసన

పెనమలూరు : జీతాలు చెల్లించాలని తాడిగడప మున్సిపాలిటీలో తడి పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్లు చేస్తున్న సమ్మె శనివారానికి ఆరో రోజుకు చేరింది. శనివారం వారు తాడిగడప సెంటర్లో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ 3 నెలలుగా జీతాలు లేక వ్యాను డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై గత నెల 26వ తారీఖున తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్, అలాగే స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే మున్సిపల్ మంత్రి నారాయణతో మాట్లాడగా సమస్య పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు. అధికారులు స్పందించి జీతాలు వచ్చేర విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెనమలూరు మండలం సిఐటియు నాయకులు మస్తాన్వలి, సిఐటియు బిల్లింగ్ వర్కర్స్ నాయకులు సత్యనారాయణ, వ్యాన్ డ్రైవర్ సంఘం నాయకులు శ్రీహరి, కిషోర్ వండర్ల, మస్తాన్, లింగయ్య, కష్ణ ,శ్రీను పాల్గొన్నారు.

నలందలో పూజలు





ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : బెంజిసర్కిల్ వద్ద గల నలంద విద్యానికేతన్ మైదానంలో శ్రీ విదాయ దత్త సాయిపీఠం ఆధ్వర్యంలో శనివారం శత చండీయాగాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన చండీ హెూమాల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. తొలుత మహాగ ణపతి పూజ, పుణ్యాహావాచనం, గోపూజ, రుత్విక్‌వరణ, పంచగ్రవ్య ప్రాశన, దీక్షాదారణ యాగశాల రపవేశం, అఖండ దీపస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణలో వెంకటేశ్వరస్వామి, అమ్మవార్ల ప్రతిమలకు ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమంలో ప్రముఖవ్యక్తిత్వ వికాసనిపుణులు, విద్యావత్తే ఫణి ప్రసాద్ ముక్తేవి, సుధా ప్రవీణముక్తేవి దంపతులచే ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అట్లతద్ది వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ ఆచరిస్తూ స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో శనివారం అట్లతద్ది పండుగ వేడుకలు ఘనంగా జరిపారు. ప్రిన్సిపాల్ శివరామ ప్రసాద్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని ఎస్‌విఎల్ క్రాంతి కళాశాలలో అట్లతద్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి తుంగల సుమతి దేవితో పాటు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్ రామ్ సతీమణి సాయి సుప్రియ పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అతిథులు పండుగ సంప్రదాయ పురస్కరించుకొని ఊయల ఊగి సందడి చేశారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, టిడిపి తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, దుర్గగుడి డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప తదితరులు పాల్గొన్నారు.

విఎంసి... నీ చిరునామా ఎక్కడ ?

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (విఎంసి) నీ చిరునామా ఎక్కడ అని వరద బాధితులు ప్రశ్నిస్తున్నారు. తమకు వరద సాయం అందలేదని కలెక్టరేట్‌కు బాధితులు నేటికీ కూడా క్యూ కడుతూనే ఉన్నారు. నేటికీ వివిధ రూపాల్లో వేలాది మందికి సాయం అందని వారున్నారు. ఎన్యుమరేషన్ కూడా హేతుబద్దంగా సరిగా జరగలేదు. కార్యాలయాల చుట్టూ వరద బాధితులు తిరుగుతూనే ఉన్నారు. కానీ ఈ వ్యవహారంలో విజయవాడ నగరపాలక సంస్థ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శ ఉంది. అసలు నగరపాలక సంస్థ కౌన్సిల్ ఉన్నట్లా... లేనట్లా అని వరద బాధితులతో పాటు విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల్లో గతంలో ఎన్నడూ ఎదురు కానీ ఓ విచిత్రకరమైన పరిస్థితి కౌన్సిల్‌లో తయారయింది. సభ్యుల సంఖ్యరీత్యా వైసిపికి కౌన్సిల్‌లో ఆధిక్యత ఉన్నప్పటికీ...ఏమి చేయలేని నిస్సాహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ వరద బాధితులను పూర్తిగా విస్మరించిందనే విమర్శ లేకపోలేదు. కౌన్సిల్‌లో తగిన బలం లేకపోయినా స్థానికంగా, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల అండ ఉన్న టిడిపి కార్పొరేటర్లు సైతం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నగరానికి చెందిన టిడిపి కూటమికి చెందిన ఎంఎల్‌ఎలు సైతం కౌన్సిల్ పట్ల మిన్నకుండిపోతున్నారు. అధికార కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు గడిచినా విఎంసి కౌన్సిల్‌లో ఎక్స్ అఫిషియో మెంబర్లగా ఎమ్మెల్యేలు నేటికీ ప్రమాణస్వీకారం చేయకపోవడం గమనార్హం. అటు వైసిపికానీ, ఇటు టిడిపి కానీ బాధితులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి, కనీసమైన స్పృహ లేకుండాపోయింది. అయితే ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించి, వరద బాధితుల సాయంపై చర్చించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అటు మేయర్‌కు, ఇటు నగర కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చినా దానిపై కనీసంగా స్పందించిన పరిస్థితి లేదు. వరద బాధితులకు పూర్తి స్థాయిలో సాయం అందించడంలో టిడిపి ఘోరంగా విఫలమయిందని రాష్ట్ర గవర్నర్‌కు శనివారం వినతిపత్రం అందజేసిన వైసిపికి చెందిన నగర



మేయర్, డిప్యూటీ మేయర్లు, ఆపార్టీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలకు కనీసంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలనే ఆలోచన, ధ్యాస లేకపోవడం గమనార్హం. కౌన్సిల్ వ్యవహారంలో టిడిపి ఎమ్మెల్యేలు, ఆపార్టీ కార్పొరేటర్లు కూడా మిన్నకుండిపోయారు. సిపిఎం మాత్రం వరద బాధితులకు మొదటి నుంచి నేటి వరకు కూడా అన్ని విధాలుగా అండదండలనిస్తూ అటు ప్రభుత్వంపై వత్తిడి తీసుకొస్తూనే ఉంది.

నేటికీ ఇబ్బందుల్లోనే...

ఘోరమైన వరద విపత్తులో నగరంలోని 32 డివిజన్లలోని ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో సర్వం కోల్పోయి నేటికీ కూడా అనేక మంది పలు రూపాల్లో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. తమను ఆదుకునే వారు ఎవరనే ధీనమైన స్థితిలో వేలాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. నగరాన్ని ముంచెత్తిన వరద సంఘటన జరిగి 50 రోజులయింది. కానీ విఎంసి కౌన్సిల్‌కు కనీసంగా చీమకుట్టినట్లుగా కూడా లేదని వరద బాధితులు మండిపడుతున్నారు. ఏ విధమైన సహాయక చర్యలు తీసుకోపోగా, ఆస్థి పన్ను, ఇతర పలు రూపాల్లో పనులు చెల్లించాలని సంబందిత విఎంసి అధికారులు నోటీసులు జారీ చేయడం, దానిపై వరద బాధితుల నుంచి, ముఖ్యంగా సిపియం నుంచి తీవ్రమైన వ్యతిరేకత, ఆందోళనలు చేసిన తరువాత ప్రభుత్వ స్థాయిలోనే పన్నులు వసూలుకు వెనుకంజ వేయాల్సి రావడం గమనార్హం. వరద ప్రభావిత సింగ్‌నగర్‌లోని ఏడెనిమిది డివిజన్లతో పాటు వన్‌టౌన్ ఊర్మిళానగర్, కబేళా, తూర్పు నియోజకవర్గంలోని తారకరామానగర్ తదితర ఏరియాల్లో నేటికీ కూడా పలు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. దెబ్బతిన్న రహదారులు, డ్రైయిన్లు, వాటర్ పైప్‌లైన్లు, దెబ్బతిన్నాయి. శానిటేషన్ అధ్వాన్నంగా తయారయింది. వాంబేకాలనీ, ఇతర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రైల్వే స్థలాల్లో నీరు నిలిచిపోయి దోమలు పెరిగిపోతూ చుట్టుపక్కల ఇళ్లల్లోఉండటానికి కూడా వీలు లేక, ప్రజలు పలురూపాల్లో వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికయినా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించి, బాధితు సాయంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన వర్క్సుపై సమగ్రంగా చర్చించి, ప్రణాళికా బద్దమైన చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలు కోరుతున్నారు.

- రాజు

చెస్ పోటీలకు ఎంపిక



ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు సత్య నారాయణరాజు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో తమ పాఠశాలలో ఈ నెల 18వ తేదీ నుండి అండర్ 17 జిల్లాస్థాయి చెస్ పోటీలు జరుగుతున్నట్లు అయన చెప్పారు. ఈ పోటీల్లో తమ పాఠశాల పదో తరగతి విద్యార్థిని షేక్ సమీనా అత్యంత ప్రతిభతో చెస్‌లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవటం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయునితో పాటు, ఉపాధ్యాయినీలు, వ్యాయామోపాధ్యాయిని సుకన్య విద్యార్థిని అభినందించారు.

విద్యార్థులకు ఎన్‌సిసి సర్టిఫికెట్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి) ఏ ధ్రువీకరణ పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎన్.సి.సి క్యాడెట్లను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిక్షణ స్ఫూర్తితో దేశానికి సేవలందించాలన్నారు. వారు ఉజ్వల భవిష్యత్తుతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎన్.సి.సి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతన కొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో వశిష్ట సాఫ్ట్వేర్ సర్వీసెస్ అనే బెంగుళూరు సంస్థ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. డ్రైవ్‌లో పాల్గొన్న బెంగళూరుకి చెందిన సాఫ్ట్వేర్ సంస్థ ఆర్కే కళాశాలలో చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులకు, మొదటి రౌండ్ గ్రూప్ డిస్కషన్, రెండో రౌండ్ టెక్నికల్ ఇంటర్వ్యూ, మూడో రౌండ్ ఫేస్ టు ఫేస్ రౌండ్ కండక్ట్ చేయగా వచ్చిన రిక్రూట్మెంట్ టీం 15 మంది విద్యార్థులకు అవకాశం కల్పించింది. సెలెక్ట్ అయిన 15 మంది విద్యార్థులు మార్చిలో ఆన్ బోర్డింగ్ అవుతారని పేర్కొన్నది. ఆ సాఫ్ట్వేర్ సంస్థ సెలెక్ట్ అయిన 15 మందికి అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ అర్హతను అందజేసింది. కాలేజీ చైర్మన్ మద్దులూరి మాలకొండయ్య, సెక్రటరీ మహేంద్రనాథ్, ట్రెజరర్ అమర్నాథ్, ప్రిన్సిపల్ డాక్టర్ కొండ్రగుంట రామకృష్ణయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ సాయిరాం, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర సంతోష్ కుమార్, కాలేజీ యాజమాన్యం, ఫ్యాకల్టీ అందరూ సెలెక్ట్ అయిన 15 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : టివిఎస్ మోపెడ్‌పై వస్తూ, స్తంభానికి తగలడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం జరిగింది. మండలంలోని చింతల నర్వ గ్రామానికి చెందిన స్వర్ణరామయ్య అనే వ్యక్తి మధిరవైపు నుండి చింతల నర్వకు వచ్చే నేపథ్యంలో పెనుగొలను-చల్లగుండ్ల వారి పాలెం మధ్యన ప్రధాన రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. అప్రమత్తంగా లేని ఆ వ్యక్తి నేరుగా స్తంభానికి తగలడంతో కుడి కంటి భాగాన తీవ్ర గాయమైంది. బాటసారులు స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

వరద బాధితులకు ప్రత్యేక వైద్య శిబిరం



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వరద ప్రభావంతో విజయవాడలోని అనేక ప్రాంత ప్రజలు ఇబ్బందిపడ్డారని అందుకే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్) ఎం.బబిత తెలిపారు. శనివారం విజయవాడ అర్బన్ పరిధిలోని న్యూ వాంబే కాలనీ యూపీహెచ్‌సీలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎం.బబిత సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.బబిత మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, గౌరవ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మార్గనిర్దేశనంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పోలీస్ శాఖ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ద్వారా వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు కార్డియాలజిస్టుతో పాటు గైనకాలజిస్టు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, ఫిజీషియన్ తదితర స్పెషలిస్టు వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.3 లక్షలలోపు వార్షికాదాయం ఉన్నవారు, మహిళలు, పిల్లలు, ఎస్‌సి, ఎస్‌టిలు, వరదలు వంటి విపత్తు ప్రభావిత ప్రజలు తదితరులకు న్యాయ సలహా, సహాయం కోసం ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు జిల్లా, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించొచ్చని తెలిపారు. 15100 హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరుకు కూడా ఫోన్ చేయొచ్చని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం.బబిత వివరించారు. డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని మాట్లాడుతూ వాంబేకాలనీ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు స్పెషలిస్టు వైద్యులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇసిజి, ఎకో పరీక్షల నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 63 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ హెచ్.అమర రంగేశ్వరరావు, సిఐ వెంకటేశ్వర్లు, డిపిఎంఓ డాక్టర్ నవీన్, డిపిఓ మహేశ్, న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎఓఐలో విజయవంతంగా శస్త్రచికిత్స



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పునరావృత స్వరపేటిక క్యాన్సర్ (వాయిస్ బాక్స్ క్యాన్సర్)తో బాధపడుతున్న 47 ఏళ్ల వ్యక్తి అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఎఓఐ)లో విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. క్యాన్సర్ చికిత్సలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తూ, డాక్టర్ ఇషాంత్ అయినపూరి, ఆయన బృందం ఈ శస్త్రచికిత్సను అత్యంత నైపుణ్యంతో విజయవంతంగా నిర్వహించిందన్నారు. రోగి సాంబశివరావు, 9 నెలల ముందు కీమో రేడియోథెరపీ పూర్తి కోర్సు చేయించుకున్నారన్నారు. పునరావృత, అత్యంత సంక్లిష్టమైన పరిస్థితితో రావటంతో, వైద్య బృందం ఈ సాల్వేజ్ శస్త్రచికిత్సను నిర్వహించిందని తెలిపారు. శస్త్రచికిత్స చేసిన 40 రోజుల తర్వాత, రోగి గాయం పూర్తిగా నయమైందని అన్నారు. స్పీచ్ ఫంక్షన్‌ను పునరుద్ధరించడంలో సహాయపడటానికి ఆరు నెలల్లో వాయిస్ ప్రొస్థెసిస్ ప్రక్రియ ప్రణాళిక చేయబడిందని తెలిపారు. చికిత్స విజయవంతంగా నిర్వహించడం పట్ల సీటీఎస్ఐ-దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది, ఏఓఐ ప్రాంతీయ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి హర్షం వెలిబుచ్చారు. చికిత్స నిర్వహించిన సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఇషాంత్ అయినపూరిని వారు అభినందించారు.

వాటర్ ట్యాంక్ పైనుండి జారిపడి కార్మికుడు మృతి

ప్రజాశకి - వన్‌టౌన్ : కొత్తగా కడుతున్న వాటర్ ట్యాంక్‌లో పనిచేస్తూ కిందకు దిగుతూ ప్రమాదవశాత్తూ కాలుజారి క్రిందపడి ఓ కార్మికుడు మృతిచెందిన సంఘటనపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గూడురూ, మచిలీపట్నం, కృష్ణా జిల్లాలో నందం శ్రీనివాసరావు (49) భార్యతో కలిసి ఉండేవారు. ఆరు నెలల క్రితం పనికోసం విజయవాడ వచ్చారు. వైఎస్ఆర్ కాలనీ దగ్గర గల వైవి రావు ఎస్టేట్ వద్ద గల కొత్తగా ఓ వాటర్ ట్యాంక్ నిర్మాణం నేపథ్యంలో అక్కడ పని చేస్తున్నాడు. ఉదయం 9 గంటలకు శ్రీనివాసరావు పనికి వెళ్ళాడు. సుమారు మధ్యాహ్నం 4 గంటల సమయంలో టీ తాగడానికి వాటర్ ట్యాంక్ నుంచి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై మృతిచెందాడు. మృతుని భార్య, సోదరుడు సంఘటనా స్థలానికి చేరుకుని టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు నందం వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శాశ్వత ఇళ్లపట్టాలివ్వాలి

ప్రజాశకి - వన్‌టౌన్ : పాత రాజరాజేశ్వరి పేటలోని నివాసితులకు శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇళ్లపట్టాలను కోరుతూ స్థానిక ప్రజలు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించగా బాధితులతో కలిసి ఈ కార్యక్రమంలో వెలంపల్లి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలు నివాసం ఉంటున్నారన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకూ వారికి తోడుగా ఉంటామన్నారు.